REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

సంపుటి : 4 | సంచిక : 275 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 19-04-2025 | పేజీలు : 5



జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**పాఠకులకు విజ్ఞప్తి**


జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

# నేడు ఇ-చెక్ థీమ్‌తో స్వచ్ఛాంధ్ర

- ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ చేపట్టండి
- సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్‌పై దృష్టి
- ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ నిర్దేశం



**అమరావతి, ఏప్రిల్ 18 (జనస్వరం) :** 'స్వర్ణాంధ్ర-2047' సంకల్పంలో భాగంగా ప్రభుత్వం ప్రతినెలా స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన (శనివారం) 'ఇ-చెక్' థీమ్‌తో కార్యక్రమం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఇ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడంపై దృష్టి సారించనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు శుక్రవారం ఎక్స్‌లో స్పందించారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుందని, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు, కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక గ్రూపు సభ్యులను గుర్తించి, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ అనేది ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాల నినాదం కావాలని పేర్కొన్నారు. మరోవైపు శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతోందని, ఈ నెల 19న 'ఇ-చెక్' అనే థీమ్‌తో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.

**ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా ఆర్ఆర్ఆర్ సెంటర్లు**

ఇ-చెక్ అంటే అన్ని మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు, దుకాణాల్లోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి రీయూజ్ చేయడమని మంత్రి వివరించారు. ఇందుకోసం మున్సిపాలిటీల్లో ప్రత్యేకంగా సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మున్సిపాలిటీల్లో ఉన్న ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్లను ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా మార్చనున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ కేంద్రాల్లో ఇ-వ్యర్థాలు సేకరించేందుకు స్వయం సహాయక సం ఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఇళ్లు, దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాల్లో ఇవ్వడం ద్వారా తగిన నగదు కూడా చెల్లిస్తారన్నారు. ఇదే సమయంలో మహిళలకు కూడా ఉపాధి కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో మొత్తం 222 ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి చెప్పారు. శనివారం నుంచి జరిగే ఇ-వేస్ట్ కలెక్షన్ కోసం మున్సిపల్ కమిషనర్లు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని విజయవంతం చేయాలని సూచించారు. కాగా, మంత్రి శనివారం నెల్లూరులో స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో పాల్గొంటారు.

# ఎండ వాన

- రాష్ట్రంలో విచిత్ర వాతావరణం..
- అల్లూరి జిల్లాలో పెనుగాలుల బీభత్సం
- కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు..
- అంధకారంలో ఏజెన్సీ గ్రామాలు
- నేడు, రేపు ఈదురుగాలులతో వర్షం

**అమరావతి, విశాఖపట్నం, పాడేరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** వాతావరణ అనిశ్చితో రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొంది. రాయలసీమ మరి కొన్ని ప్రాంతాల్లో ఎండలు మండిపోతుంటే, ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. రాష్ట్రంలో శని, ఆదివారాల్లో చాలా ప్రాంతాల్లో ఎండలు, వడగాడ్పులు ఉన్నా.. మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు, అక్కడక్కడా మోస్తరు వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, రాయలసీమ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. వాతావరణ అనిశ్చితితో ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు రాయలసీమలో శుక్రవారం అక్కడక్కడా క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి వర్షాలు కురిశాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 36.2, అల్లూరి జిల్లా అరకులో 32.5, శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరులో 30.2, అన్నమయ్య జిల్లా నగరిమడుగులో 28 మిల్లీమీటర్ల వాన పడింది. 21 ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. అల్లూరి జిల్లాలోని పాడేరు డివిజన్ పరిధిలో పెనుగాలులు బీభత్సం సృష్టించాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. డి.గొందూరు సమీపంలో హైవేపై భారీ వృక్షం కూలిపోయింది. కొయ్యూరు మండలం పి.మాకవరం, నడింపాలెం మార్గంలో చెట్లు కూలి పోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అల్లూరి ఏజెన్సీలో అంధకారం నెలకొనడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు యంత్రాంగం రంగంలోకి దిగింది. మరోవైపు నంద్యాల జిల్లా దొర్నిపాడులో 41.7, కడప జిల్లా కొంగలవీడులో 41.6, అన్నమయ్య జిల్లా కంభాలకుంటలో 40.9, తిరుపతి జిల్లా యాతలూరులో 40.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, పల్నాడు జిల్లా అమరావతి, పెదకూరపాడు మండలాల్లో తీవ్రంగా, విజయనగరం, మన్యం, అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 73 మండలాల్లో మోస్తరు వడగాడ్పులకు అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.



# భూకబ్జాలను సహించం

- నేనే స్వయంగా జిల్లాల్లో పర్యటిస్తా
- తొలుత కాకినాడ, విశాఖలో తిరుగుతా
- భూదందా బాధితులతో మాట్లాడతా
- అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష




**అమరావతి, ఏప్రిల్ 18 (జనస్వరం) :** కష్టపడి సంపాదించుకున్న చిన్నపాటి జాగాలను, వారసత్వంగా వచ్చిన భూములను కాపాడుకోవడానికి సామాన్యులు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భూకబ్జాలను సహించబోమన్న ఆయన, దీనిపై నేరుగా బాధితులతో మాట్లాడేందుకు జిల్లాల్లో పర్యటించనున్నట్లు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో అధికారులతో ఈ సమస్యపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ సమీక్షించారు. కొద్ది రోజులుగా భూకబ్జాలు, తప్పుడు రెవెన్యూ రికార్డుల సమస్యతో బాధపడుతున్న వారినుంచి అభ్యర్థనలు అందుతున్నాయన్నారు. విశాఖ, కాకినాడ, తిరుపతి, కడప ప్రాంతాల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, అందువల్ల తొలుత కాకినాడ, విశాఖలో పర్యటిస్తానని తెలిపారు. "గత ప్రభుత్వంలో కాకినాడ జిల్లా పరిధిలో ఓ వైసీపీ నాయకుడు, ఆయన అనుచరులు బ్రాహ్మణుల ఆస్తులు లాగేసుకున్నారు. సత్రం భూములు, దేవదాయ, ధర్మాదాయ ఆస్తులను కబ్జా చేశారు. కాకినాడలో వ్యాపారుల భవనాలను తీసుకునేందుకు బెదిరింపులకు దిగారు. తిరుపతిలోనూ మఠం భూములను ఆక్రమించి గేట్లు పెట్టారు. విశాఖనగర శివార్లు, పారిశ్రామికంగా విస్తరించిన ప్రాంతాల్లోని భూముల విషయంలో నాడు వివాదాలు సృష్టించారు. వీటన్నింటిపైనా నాకు ఫిర్యాదులు అందుతున్నాయి" అని చెప్పారు. ప్రజల ఆస్తులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలనీ, భూదందాలు, అక్రమాలు చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందనే సంకేతం పంపాలని పవన్ ఆదేశించారు. "నేనే స్వయంగా జిల్లా కేంద్రాలకు వెళ్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల సమక్షంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తా. వారి బాధలు తెలుసుకొని, భరోసా ఇస్తా. ఒకవేళ కూటమి నేతలు భూఆక్రమణలకు పాల్పడినట్టు తేలినా ఉపేక్షించం" అని స్పష్టం చేశారు.

టీడీపీ కార్యాలయానికి వినతులతో

# పోటెత్తిన అర్జీదారులు

2లో..

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 19 ఏప్రిల్ 2025,

తిథి : శుద్ధ షష్ఠి (రా.06:25వ.కు),

నక్షత్రం : మూల (ఉ.10:22వ.కు)

బ్రహ్మ ముహూర్తం : తె.04:17ల తె.05:05

రాహుకాలం : ఉ.09:00ల ఉ.10:34,

యమగండం : మ.01:40ల మ.03:14,

వర్జ్యకాలం : ఉ.08:39ల ఉ.10:34, రా.08:37ల రా.10:33

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 19 ఏప్రిల్ 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:50

సూర్యోదయం : ఉదయం గం. 06:03

జొహర్ : మధ్యాహ్నం గం. 12:19

అసర్ : సాయంత్రం గం. 03:30

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:35

ఇష : రాత్రి గం. 07:48




జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# కూతురికి పెళ్లి చేశాక.. తల్లి ఈ విషయాల్లో జోక్యం చేసుకుంటే

# కొంప కొల్లేరే..!

కూతురికి పెళ్లి చేశాక తల్లి కొన్ని విషయాల్లో అస్సలు జోక్యం చేసుకోకూడదు. అలా చేస్తే వారి వ్యక్తిగత జీవితాల్లో అనవసరమైన ఒత్తిడి, కలహాలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా తల్లి జోక్యం చేసుకోకూడని కొన్ని విషయాలు ఇక్కడ ఉన్నాయి.

**వారి వ్యక్తిగత నిర్ణయాలు :** కూతురు, అల్లుడు తమ జీవితానికి సంబంధించిన ఎలాంటి నిర్ణయాలైనా (ఆర్థికపరమైనవి, ఉద్యోగపరమైనవి, కుటుంబపరమైనవి) స్వతంత్రంగా తీసుకునేలా ప్రోత్సహించాలి. వారి అభిప్రాయాలను గౌరవించాలి. మీ అభిప్రాయం అడిగితే చెప్పవచ్చు కానీ మీ నిర్ణయాన్ని రుద్దకూడదు.

**వారి వైవాహిక జీవితం :** భార్యాభర్తల మధ్య ఉండే వ్యక్తిగత విషయాల్లో, వారి మధ్య గొడవల్లో లేదా అభిప్రాయ భేదాల్లో తల్లి జోక్యం చేసుకోకూడదు. వారి సమస్యలను వారే పరిష్కరించుకునే అవకాశం ఇవ్వాలి. మీ జోక్యం పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు.

**వారి కుటుంబ నియంత్రణ, పిల్లల పెంపకం :** పిల్లలు ఎప్పుడు కావాలి, ఎంతమంది కావాలనే నిర్ణయం పూర్తిగా వారి వ్యక్తిగతం. అలాగే, పిల్లలను ఎలా పెంచాలనే విషయంలో మీ సూచనలు అడిగితే ఇవ్వవచ్చు కానీ మీ పద్ధతే సరైనదని ??? తేవద్దు. వారి పెంపక విధానాన్ని గౌరవించాలి.



## ఎడిటోరియల్

**వారి జీవన విధానం, అలవాట్లు :** వారి ఆహారపు అలవాట్లు, ఇంటిని నిర్వహించే విధానం, స్నేహితులు, బంధువులతో ఎలా ఉండాలనే విషయాల్లో మీ ఇష్టాయిష్టాలను రుద్దకూడదు. వారికి నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఇవ్వాలి.

**వారి ఆర్థిక వ్యవహారాలు :** వారి ఆదాయం, ఖర్చులు, పెట్టుబడులు వంటి ఆర్థిక విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకోకూడదు. ఆర్థిక సలహా అడిగితే ఇవ్వవచ్చు కానీ వారి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని గౌరవించాలి.

**వారి బంధువులు, స్నేహితులతో సంబంధాలు :** మీ కూతురు, అల్లుడు వారి స్నేహితులు, బంధువులతో ఎలా ఉండాలనే విషయంలో మీ అభిప్రాయాలను తేవద్దు. వారి వ్యక్తిగత సంబంధాలను వారే నిర్ణయించుకునేలా వదిలేయాలి.

**వారి వ్యక్తిగత సమయం, ప్రణాళికలు :** వారు తమ సమయాన్ని ఎలా గడుపుతున్నారు, ఎక్కడికి వెళ్తున్నారనే విషయాల్లో అనవసరంగా ఆరా తీయకూడదు. వారి వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలి.

**తల్లిగా మీరు ఏమి చేయగలరు :**

మీ కూతురికి, అల్లుడికి ప్రేమ, మద్దతు, ప్రోత్సాహాన్ని అందించండి. వారు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవండి. వారి సంతోషంలో పాలు పంచుకోండి. వారు మీ సలహా అడిగినప్పుడు మాత్రమే ఇవ్వండి. వారి వ్యక్తిగత గోప్యతను, స్వతంత్రతను గౌరవించండి. కూతురు పెళ్లి తర్వాత ఆమె ఒక కొత్త జీవితాన్ని ప్రారంభిస్తుంది. తల్లిగా మీరు ఆమెకు ఒక స్నేహితురాలిగా, మార్గదర్శకురాలిగా ఉండాలి కానీ ఆమె జీవితంలో అధికారం చెలాయించే వ్యక్తిగా ఉండకూడదు. వారి బంధాన్ని బలపరుచుకోవడానికి వారికి స్థలం, స్వేచ్ఛ ఇవ్వడం చాలా ముఖ్యం.



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించుటకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుంది..

- నిడదవోలు ఆర్టీసీ డిపో నుండి హైదరాబాద్‌కి నూతన ఆర్టీసీ సర్వీసు ప్రారంభం
- మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి ప్రారంభించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు



**నిడదవోలు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిడదవోలు డిపో నుండి హైదరాబాద్‌కి నూతన సర్వీస్‌ను ప్రారంభించినట్లు ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నిడదవోలు ఆర్టీసీ కార్యాలయంలో ఆయన సాంస్కృతిక శాఖ మంత్రి కందులు దుర్గేష్‌తో కలిసి ఈ నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించుటకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందన్నారు. ఈ బస్సు సర్వీస్ చాగల్లు, పంగిడి, దేవరపల్లి, జంగారెడ్డి గూడెం, ఖమ్మం మార్గంలో నడుస్తుందని పేర్కొన్నారు. ఈ సర్వీస్‌ని నిడదవోలు చుట్టూ పక్కల ఉన్న ప్రతి ఒక్క ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.. రాష్ట్ర ప్రజలు తమ గమ్య స్థానాలకు సుఖంగా సురక్షితంగా ప్రయాణం చేయాలనేది కూటమి ప్రభుత్వం సంకల్పమని అన్నారు.. కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం రహదారులు అభివృద్ధికి సూచికలనీ వారు పేర్కొన్నారు. ఈ నూతన బస్సు ప్రారంభం ద్వారా పట్టణ ప్రజలు మరింత సురక్షితంగా సౌకర్యవంతంగా ప్రయాణించి గలరని వారు పేర్కొన్నారు. ఈ బస్సుల ద్వారా ముఖ్యమైన ప్రాంతాలకు, మరింత విస్తృతమైన, రవాణా సదుపాయాలు అందించడంతో పాటు ప్రయాణ ఖర్చును తగ్గించేందుకు కూడా ఇది దోహదపడుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మొహియుద్దీన్, ఎం.శ్రీను, ముస్తఫా, కేవీఎస్ నారాయణ, సత్తిబాబు, అప్పారావు, లీలా రాణి, శివ ప్రసాద్, ఎన్ఎంయూ నాయకులు ఆర్.వి.రావు, సురేష్, రమేష్, రాజశేఖర్, రాము, ఈస్ట్ గోదావరి ఆర్ఎం షర్మిలా, నిడదవోలు డీఎం వెంకటేశ్వర్లు, నిడదవోలు మున్సిపల్ చైర్మన్, ఆర్టీసీ ఉన్నతాధికారులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెక్యులరిజాన్ని గౌరవించే ప్రభుత్వం మాది

**దైవజనులకు గౌరవభృతి విడుదల**



**జగ్గంపేట, ఏప్రిల్ 18 (జనస్వరం) :** స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ సెక్యులరిజాన్ని ప్రోత్సహిస్తుందని దానికి నిదర్శనం కుటమి ప్రభుత్వం పాస్టర్ సోదరులందరినీ గౌరవిస్తూ నెలకి రూ.5000లు గౌరవ వేతనం శుక్రవారం విడుదల చేసినట్లు తెలిపారు. నిర్ణయం తీసుకున్న మూడు నెలల్లోనే ఈ కార్యక్రమాన్ని అమలులో పెట్టడం కుటమి ప్రభుత్వ విజయమాన్నారు. ముఖ్యంగా మాజీ టీటీడీ చైర్మన్ వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల గోశాలపై చేస్తున్న అసత్య ప్రసారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసి హిందూ ధర్మాన్ని భ్రష్టు పట్టించడానికి అసత్య ఆరోపణ చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి మూడు గోశాలలు ఉన్నాయని ఒకటి తిరుమలలోనూ, రెండోది పలమనేరులోను మూడవది తమ్మయ్యపాలెంలోను ఉన్నాయని 1956లో టీటీడీ గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి నెలకు 12 గోవులు ఈ మూడు గోశాలలో చనిపోతున్నాయని నెలకు 15 గోవులు గోశాలలో పుట్టటం, దానం ఇవ్వడం ద్వారా వస్తున్నాయని గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఇదే జరుగుతుందని తెలియజేశారు. వచ్చే బోర్డు మీటింగ్ అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పల రాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జాస్తి వసంత్, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, గండే కాశీ విశ్వనాథ్, సాంబతుల చంద్రశేఖర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయానికి వినతులతో

# పోటెత్తిన అర్జీదారులు

**హోంమంత్రి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ స్పందన**



**మంగళగిరి, ఏప్రిల్ 18 (జనస్వరం) :** టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమ సమస్యలకు పరిష్కారం దొరకాలనే ఆకాంక్షతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు హోంమంత్రి వంగలపూడి అనిత, ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలను తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు నాయకులు కృషి చేశారు.

**బాధితురాలి మనోవేదనను ఆసక్తిగా విన్న హోంమంత్రి :**

గుంటూరు జిల్లా చేబ్రోలు నివాసితురాలు ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ, తన భర్త మరణించిన తరువాత అత్తమామలు, మరదలు కెనడాకు వెళ్తామని చెప్పి ఆస్తి హక్కులపై మోసం చేశారని హోంమంత్రి అనితకు విన్నవించారు. తనకు న్యాయం జరగాలని కోరారు. అర్జీ స్వీకరించిన అనిత, బాధితురాలిని ఓదార్చుతూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ప్రభుత్వ భూముల కబ్జాపై ఫిర్యాదులు :**

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం కోనంగిపల్లికి చెందిన పేసం మధు, వైసీపీ నేత పి.రామిరెడ్డి ప్రభుత్వ భూమిని మాత్రమే కాదు, తన తల్లిపేరు మీద ఉన్న పట్టా భూమిని కూడా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారుల చే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**విద్యా అవకాశాల విస్తరణపై వినతి :**

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన షేక్ మునీర్ బాషా, ఖాజీనగర్ కాలనీలోని ఎంపీయూపీ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో 9, 10వ తరగతులు కూడా ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం 8వ తరగతి వరకు మాత్రమే ఉందని, మరింతగా చదువు కొనసాగించాలనే విద్యార్థుల ఆకాంక్షకు ప్రభుత్వమే దిక్సూచి కావాలని పేర్కొన్నారు.

**స్మశానవాటికపై కబ్జా - ఆగ్రహంగా స్పందించిన గ్రామస్థులు :**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామానికి చెందిన బోజర్ల వెంకట కోటేశ్వరరావు, గ్రామ స్మశానవాటికను, చిన్న చెరువును కొందరు ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. పబ్లిక్ ప్రాపర్టీపై కబ్జాలకు తగిన శిక్షలుండాలని డిమాండ్ చేశారు.

**రైతుల భూముల ప్రయాణ మార్గాలపై ఇబ్బందులు :**

గుంటూరు జిల్లా తెనాలి మండలం సుల్తానాబాద్‌కు చెందిన పావులూరి లక్ష్మి, తమ పొలానికి వెళ్లే దారిని నూతక్ల విష్ణువర్ధన్ రావు అడ్డుకుంటున్నారని, నాలుగేళ్లుగా వ్యవసాయం చేయలేకపోతున్నామని వాపోయారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**బిల్లు నిలిపివేతతో కుటుంబ పోషణకు ఇబ్బంది :**

నెల్లూరు జిల్లాకు చెందిన సవేంద్ర బాబు, మెగా మెయిల్ కంపెనీ తరపున సబ్ కాంట్రాక్ట్ చేశామని, కానీ రూ. 19.37 లక్షల బిల్లును ఆరు సంవత్సరాలుగా చెల్లించలేదని తెలిపారు. దీనివల్ల అప్పుల పాలై కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు.

**భూ ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్లు :**

విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఆదినారాయణ తన భూమిని పైడమ్మ అనే మహిళ అక్రమంగా తన పేరుపై రిజిస్టర్ చేసుకొని అమ్మేసిందని ఆరోపించారు. న్యాయం కోసం అధికారులను ఆశ్రయించాల్సి వచ్చిందని అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన పి. లక్ష్మీదేవమ్మ కూడా తమ భూమిని నాగిరెడ్డి అనే వ్యక్తికి అక్రమంగా అమ్మారని, తమకు న్యాయం చేయాలని కోరారు.

**ప్రజల గళానికి టీడీపీ స్పందన :**

హోంమంత్రి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ స్పందిస్తూ, "ప్రతి ఫిర్యాదును తీవ్రమైన దృష్టితో పరిగణిస్తున్నాం. సంబంధిత అధికారులను వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాం," అని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## కారు ప్రమాదంలో యువకుడు మృతి



**పులివెందుల, ఏప్రిల్ 18 (జనస్వరం) :** కారు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. కడప జిల్లా సింహాద్రిపురం మండలం నిడివెల గల సమీపంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. సింహాద్రిపురం నుంచి పులివెందులకు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడి ంది. ఇందులో నలుగురు ప్రయాణిస్తుండగా శివ సాయి అనే యువకుడు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలు కావడంతో కడప రిమ్స్‌కు తరలించారు. వారు పులివెందుల టౌన్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు వారు వెల్లడించారు.

## గుడిపాడులో టీడీపీ సభ్యత్వ కార్డులు అందజేత

**అందిస్తున్న గ్రామ టీడీపీ అధ్యక్షులు జయమంగళ నాగ వెంకట శ్రీనివాస్**



**దెందులూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా టీడీపీకి 80 లక్షల మంది టీడీపీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్నారని, టీడీపీ పుట్టిందే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసమని పెదపాడు మండలం గుడిపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు జయమంగళ నాగ వెంకట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పెదపాడు మండలం గుడిపాడు గ్రామంలో టీడీపీ సభ్యత్వ కార్డుల అందజేత కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నాగ వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ మరింత బలోపేతానికి కూటమి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత దగ్గరగా అందాలని తామంతా కలిసి కృషి చేస్తామన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ ఆమోదానికి
# టీడీపీ దళిత నాయకులమంతా కట్టుబడి ఉంటాం



**పాయకరావుపేట, ఏప్రిల్ 17 (జనస్వరం) :** రాష్ట్రంలోని దళితల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి సీఎం చంద్రబాబు నాయుడు రుజువు చేశారని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై విలియం కేరీ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధి విధానాలకు అనుగుణంగా తమ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళితులకు సమ న్యాయం చేసే విధంగా సముచిత నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలోని దళితులంతా కట్టుబడి ఉంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేసే డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా దళితులందరికీ రిజర్వేషన్ ఫలాలు అందేవిదంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విలియం కేరీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంపల చినరాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులను ప్రయోజకులను చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ సమయంలో రాష్ట్రంలోని దళితులంతా ఐకమత్యంతో మెలగి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏడిద సురేష్, పార్టీ సీనియర్ నాయకులు గంపల సుబ్బారావు, సలికే చిన వెంకటరమణ, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఇందుగపల్లి తాతబ్బాయి, సలికే గోవిందరావు, శీకోలు కొండబాబు, ఎమ్మిలి దుర్గప్రసాద్, బంగారి లక్ష్మణ్, కూండ్రపు రాజు, కుంచె ప్రసాద్, గంపల రాంబాబు, బొడ్డపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 500 నియామకాలతో ఎమ్వీ..
## కొత్త ఉత్పాదక కేంద్రం ప్రారంభం



**హైదరాబాద్, ఏప్రిల్ 18, (జనస్వరం) :** సౌర శక్తి ఉత్పాదక రంగ సంస్థ ఎమ్వీ మరో కేంద్రాన్ని నెలకొల్పింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని సులిబెలెలో కొత్త ఉత్పాదన కేంద్రాన్ని ఆ సంస్థ ప్రారంభించింది. తాజా కేంద్రంతో ఎమ్వీ సౌర ఫలకాల సామర్థ్యం 6.6 గిగావాట్ పీక్, సౌర కణాల సామర్థ్యం 2.5 గిగావాట్ పీక్‌కు చేరుకుంటాయి. కొత్త కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్వీ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ డి.వి. మంజునాథ మాట్లాడుతూ దేశ పునర్వినియోగ శక్తి లక్ష్యాలకు మద్దతు ఇవ్వడంలో, సౌర ఉత్పాదనలో స్వావలంబన సాధించడంలో ఈ కేంద్రం కీలకం అని తెలిపారు. సుమారు 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ కేంద్రం 500లకు పైగా కొత్త ఉద్యోగాలు సృష్టించనుంది. ఇందులో ఇంజినీర్లు, సీనియర్ నిర్వాహకులు, కర్మాగార నిర్వహణ సిబ్బంది, పరిపాలన సిబ్బంది ఉంటారు. ప్రస్తుతం ఎమ్మీలో 2,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఎమ్వీ ప్రెసిడెంట్, సీఈఓ సుహాస్ దొంతి మాట్లాడుతూ, ఈ కేంద్రం మా ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడమే కాక, సాంకేతిక పురోగతిని, వ్యాపార విస్తరణను మెరుగుపరుస్తుంది. ఆధునిక ఆటోమేషన్, నాణ్యతా నియంత్రణ, విభిన్న సౌర ఫలకాల తయారీ సౌలభ్యంతో ఈ యూనిట్‌ని రూపొందించామని వివరించారు.

## మాదిగలను ఉన్నత శిఖరాలకు చేర్చిన
## గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ

**పందిటి అంబేద్కర్ మాదిగ**



**నెల్లూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం వింజమూరు టౌన్‌లోని బంగ్లా సెంటర్‌లో ఎంఎస్పీ మండల ఇన్చార్జీ గోచిపాతల ఆనంద్ రావు మాదిగ ఆధ్వర్యంలో మాదిగ జాతి బిడ్డలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పందింటి అంబేద్కర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు అలుపెరుగనిపోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు సాధించి పెట్టిన గొప్ప పోరాట యోధుడని, అలాంటి నాయకుడికి పాలాభిషేకం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఆయన నాయకత్వంలో పని చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఎందరో అమరుల త్యాగ ఫలితంతో మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు, నిర్బంధాలు ఎదుర్కొని జైలు జీవితం గడిపి నేడు ఎస్సీ వర్గీకరణ సాధించారని, నేడు మాదిగలను ఈ దేశంలో ఉన్నత శికరాలకు చేర్చిన గొప్పనేత అని కొనియాడారు అయితే ఎస్సీ వర్గీకరణ అమలులో ఈదేశ ప్రధాని నరేంద్ర మోడి చొరవ మరువలేనిదని ఈ సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ లకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మంద సుజాత మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేష్ మాదిగ, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు గంగపట్ల సురేష్ మాదిగ, గంగపట్టల నాగరాజు మాదిగ, పందిటి రాజేంద్ర మాదిగ, బి లక్ష్మణ్ మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, అంకి జేమ్స్, గంగపట్ల వెంగళరావు, గంగపట్ల శివ, మల్లెల రాజశేఖర్, గంగపట్ల పెంచల రావు, అంకి వెంకటేష్, అంకి శామ్యూల్, ఎం వెంకటేష్, ఎ. సుబ్బరాయుడు, మల్లెల రాజా, గంగపట్ల వెంగళరావు, గంగపట్ల ప్రకాష్, జి ప్రసన్న, ఎన్ మెగా బోస్, జి లోకేష్, ఎ. లాజర్ జి వెంగళరావు, బాల వెంగయ్య, ప్రవీణ్, కె అంకయ్య, దస్తగిరి, సాథ్రేక్, వెంగళ కృష్ణ, ఎ. చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో తదితరులు పోల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే వేళ.. శిలువ మోసిన వైసిపి ఇన్చార్జ్ గుడాల గోపి

**పాల్గొన్న మహిళా నేత కర్రా జయ సరిత**



**పాలకొల్లు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** పట్టణంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని పాలకొల్లు ఆర్‌సిఎం చర్చి ఫాదర్ యాదవ్ కిషోర్ ఆధ్వర్యంలో అనేకమంది విశ్వాసులతో పాలకొల్లు పట్టణ వీధుల్లో శిలువ మార్గం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గుడాల శ్రీ హరి గోపాలరావు (గోపి), రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత తదితరులు అతిథులుగా పాల్గొని శిలువను భుజంపై పెట్టుకుని కొంత దూరం ముందుకు తీసుకువెళ్లారు. సందర్భంగా వీరు మాట్లాడుతూ ఏసుక్రీస్తును శిలువ వేసిన రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారని చెప్పారు. ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఏసుక్రీస్తు ప్రజలందరికీ దేవుడని అన్నారు. క్రీస్తు మార్గం అనుసరణీయము ఆచరణీయము అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోగాడ ఉమామహేశ్వరరావు, దేవ రాజేష్, బుంగా జయరాజు, వీరా మల్లికార్జునుడు, రాజు, గంగిరెడ్ల ప్రసాద్, హైమావతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**నెల్లూరు ఏప్రిల్ 18 (జనస్వరం) :** నెల్లూరు అభివృద్ధి ప్రదాత, సేవా తత్పరుడు, ప్రియ తమ నేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకా రంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం జరగనుంది. కనుపర్తిపాడు సమీపంలో గల వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నారాయణ హాస్పిటల్స్, నోవా బ్లడ్ బ్యాంక్ వంటి సంస్థలు పాల్గొననున్నాయి. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేందుకు ఇప్పటికే యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఈ మేరకు రక్తదాన శిబిరానికి అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే బెడ్లు ఏర్పాటు చేయగా.. ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## 20న "స్వర్ణాంధ్ర సారథి - నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు" పుస్తకాల ఆవిష్కరణ సభ

**అమరావతి, ఏప్రిల్ 18 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్నీ పురస్కరించుకొని ఏప్రిల్ 20న "స్వర్ణాంధ్ర సారథి – నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు" పుస్తకాల రెండు సంపుటాల ఆవిష్కరణ సభ జరగనుంది. ఈ సభ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో, టి.డి. జనార్దన్, విక్రమ్ పూల సంకలనం ద్వారా రూపొందించబడిన ఈ విశిష్ట గ్రంథాలను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కమిటీ హాలు, అమరావతిలో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ప్రముఖ అతిథులుగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకం రఘురామకృష్ణంరాజు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు, తాటికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, ప్రముఖ జాతీయ జర్నలిస్టు, రచయిత ఎస్.వెంకట నారాయణ హాజరవుతారు. ఈ గ్రంథాల్లో 1995 నుంచి 2003 వరకు, 2004 నుంచి 2014 వరకు నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో చేసిన ముఖ్యమైన ప్రసంగాలు, చర్చలు, విధాన ప్రకటనలు, అభివృద్ధి ప్రణాళికలు సారాంశంగా అందించబడ్డాయి. ఈ పుస్తకాలు నేటి రాజకీయ నాయకులకు, విద్యార్థులకు, ప్రజలకు విలువైన సమాచారాన్ని అందించనున్నాయి. ఈ కార్యక్రమానికి రాజకీయ, సాహిత్య, పాత్రికేయ వర్గాల ప్రముఖులు హాజరుకానుండగా, ఆసక్తి గల ప్రతిఒక్కరికీ ఈ సభకు హాజరయ్యేలా ఆహ్వానం అందిస్తున్నారు.

## శ్రీశ్రీశ్రీ ఎర్ర కొండమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్**



**కొయ్యూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** మండలంలోని శరభన్నపాలెం, నడింపాలెం గ్రామాల మధ్య వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ శ్రీఎర్ర గొండమ్మ జాతర మహోత్సవాలు పోస్టర్ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి 23 వరకు నాలుగు రోజులు పాటు ఎర్ర కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాలుగు రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శరభన్నపాలెం సర్పంచ్ కిముడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి, ఉప సర్పంచ్ సంపరి త్రిమూర్తులు, నడింపాలెం సూపర్ సర్పంచ్ పనసల రాము, నడింపాలెం పిసా కమిటీ అధ్యక్షులు మాతే రాధాకృష్ణ, జనసేన పార్టీ నాయకులు జుర్రా ప్రకాష్, సుమర్ల వెంకటరమణ తదితరులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ం

## ఏసుక్రీస్తు తన శాంతి బోధనలతో ప్రపంచాన్నే ప్రభావితం చేశారు

- ప్రజలంతా సహనం శాంతి అహింస మార్గంలో ప్రయాణించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యం
- పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్



**విజయవాడ, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ఏసుక్రీస్తు తన శాంతి బోధనలతో ప్రపంచానే ప్రభావితం చేశారని, ప్రజలంతా సహనం శాంతి అహింస మార్గంలో ప్రయాణించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమని పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవితం ఆదర్శంగా తీసుకొని మనందరం ప్రేమతో జీవిద్దామని పేర్కొన్నారు. స్థానిక గాయత్రీ నగర్ లోని మరనాత విశ్వాస సమాజంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు చేసిన త్యాగాన్ని అంగీకరించాలని కోరారు. శాంతియుత సమాజం కోసం చెల్లించిన యేసు క్రీస్తు చేసిన బోధన పద్దాగాన్ని మీరు అంగీకరించాలన్నారు అందించడం లేకపోతే మరల క్రీస్తు జననం అనే పదానికి లేదన్నారు తెలియజేయడం కోసం తన రక్తాన్ని చెల్లించిన యేసు క్రీస్తు చేసిన బోధనలు ప్రతి ఒక్కటి అనుసరించాలని కోరారు. ఏసు తన శాంతి బోధనలతో ప్రపంచాన్ని ప్రభావితం చేశారని, ప్రజలంతా సహనం, శాంతి, అహింస మార్గంలో పయనించినప్పుడు సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. విశ్వ మానవాళిని ప్రేమతో చూడాలని కరుణామయుడి బోధనల సారమని క్రీస్తు భక్తులకు ఉపదేశించారు.

## మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని..
## స్వామిఅమ్మవార్లకు పల్లకి సేవ, ఊయల సేవోత్సవం





**శ్రీశైలం, ఏప్రిల్ 18 (జనస్వరం) :** శ్రీశైలభ్రమరాంబామల్లికార్జున స్వామివార్లకు మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని శాశ్రోక్తంగా ఊయల సేవ,పల్లకిసేవ నిర్వహించారు. ప్రతి శుక్రవారం రోజు, పౌర్ణమి, ములానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ, పల్లకి సేవ జరిపించబడుతుంది. సాయంత్రం ఈ సేవలలో భాగంగా ముందుగా లోకాకళ్యాణాన్నికాంక్షిస్తూ అర్చక వేదపండితులు సేవా సంకల్పాన్ని పఠించి తదుపరి ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించి అనంతర ఉయలలో వేంచెంబు చేయించిన శ్రీ స్వామిఅమ్మ వార్ల ఉత్సవమూర్తులకు శాస్రోక్తంగా షోడశోపచార పూజనిర్వహించి విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్రనామర్చన పూజలు నిర్వహించారు. ఊయల సేవను, పల్లకిసేవను పురస్కరించుకొని స్వామిఅమ్మ వార్లకు విశేషంగా పుష్పా అలంకరణ, పుష్పాఅర్చన నిర్వహించారు. ఈ సేవలలో కార్యనిర్వాహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

## కళారాధన లో... నృత్యప్రదర్శన!



**శ్రీశైలం, ఏప్రిల్ 18 (జనస్వరం) :** శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా శుక్రవారం ఏర్పాటుచేసిన సంప్రదాయ నృత్యప్రదర్శన భక్తులకు విశేషంగా అలరించింది. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని, ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఆలయ దక్షిణమాడవీధిలోని ధర్మపథం వేదికపై శ్రీసాయి నృత్య కళాశాల నందికొట్కూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ నృత్యప్రదర్శనలో కళాకారులు పలు భక్తి గీతాలకు,అష్టకష్టాలకు నృత్యప్రదర్శన చేశారు. ఈ నిత్యకళారాధనలో ప్రతిరోజుహరికథ, బుర్రకథ, సాంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## మల్లన్నసేవలో... మణిశర్మ



**శ్రీశైలం, ఏప్రిల్ 18 (జనస్వరం) :** శ్రీశైలభ్రమరాంభ మల్లికార్జున స్వామివార్లకు ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. శుక్రవారం ఉదయం మణిశర్మ దంపతులు స్వామివార్లను దర్శించుకున్న తదుపరి ఉభయదేవాలయాల అర్చక స్వాములు ఆశీర్వదించారు.

## అమరావతి దేశానికే క్రీడా రాజధాని అవుతుంది

- మూలపాడు క్రికెట్ స్టేడియంలో జర్నలిస్టులకు ప్రత్యేక టోర్నమెంట్ ప్రారంభం
- రాష్ట్రానికి ఐపీఎల్ టీమ్ ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 (జనస్వరం) :** రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అమరావతి దేశానికే క్రీడా రాజధానిగా మారబోతున్నదని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మండలంలోని మూల పాడు గ్రామంలో గల ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమైన "అమరావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్" పోటీలు మూడురోజుల పాటు జరగనున్నాయి. ఈ టోర్న మెంట్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ రవినాయుడు కలిసి ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌కు టాస్ వేశారు. అనంతరం ఎంపీ కేశినేని స్వయంగా కాసేపు క్రికెట్ ఆడారు. ఐపీఎల్ ప్రారంభమై 17 ఏళ్లు పూర్తైన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, "ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్పోర్ట్స్ గ్రౌండ్లు ఏర్పాటు చేయాలని ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రభుత్వ పాఠశాలలు, గ్రామాల వారీగా క్రీడా పోటీ లు నిర్వహించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నాం. రాబోయే క్రిస్మస్, సంక్రాంతి సెలవుల్లో జిల్లా స్థాయిలో క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నాం" అని తెలిపారు. అలాగే రాష్ట్రానికి ఐపీఎల్ జట్టు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు మీద దృష్టి సారించినట్లు చెప్పారు. మూలపాడు ప్రాంతాన్ని స్పోర్ట్స్ సిటీగా అభివృద్ధి చేసి, స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించాలన్నది ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. ఈ క్రికెట్ స్టేడియం అభివృద్ధికి ఐసీసీ చైర్మన్ జై షా హామీ ఇచ్చినట్లు కూడా వెల్లడించారు. ఈ కార్య క్రమంలో శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ, "పత్రికా విలేకర్లు నిత్యం వార్తల సేకరణలో నిమగ్నమై ఉంటారు. వారి కోసం ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్ వారిలో ఉత్సాహాన్ని నింపుతుంది. క్రీడల ప్రోత్సాహానికి మీడియా పాత్ర ఎంతో కీలకం" అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, టీడీపీ మూలపాడు గ్రామాధ్యక్షుడు కాకి నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గరికపాటి శివ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బిడ్డ.. మజాకా..!


- రికార్డుల గురించి ఆలోచించే వంశం కాదు.. చరిత్ర సృష్టించే వంశం
- "అర్జున్ S/O వైజయంతి" విజయోత్సవాల్లో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 18 (జనస్వరం) :** విశాఖ సిటీ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం విడుదలైన నందమూరి కళ్యాణ్ రామ్ చిత్రం "అర్జున్ s/o వైజయంతి" విజయోత్స వాలు జగదాంబ థియేటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు కళ్యాణ్ రామ్ నటించిన చిత్రాలు అన్నిటిని మించి ఈ చిత్రం ఉందన్నారు. రికార్డుల గురించి ఆలోచించే వంశం కాదు.. చరిత్ర సృష్టించే వంశం అని తెలిపారు. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ నటన అద్భుతం, ముఖ్యంగా తల్లి - కొడుకుల మధ్య ఉన్న సెంటిమెంట్, యాక్షన్, ఫైట్స్ అద్భుతంగా వచ్చాయన్నారు. ప్రజలు ఈ చిత్రాన్ని అద్భుతం గా ఆదరిస్తారని ముఖ్యంగా మహిళలు ఈ చిత్రాన్ని బ్రహ్మరథం పడతారని, అలాగే సమ్మర్ బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పి.నరసింహ చౌదరి, వేగి రాధాకృష్ణ, జగదాంబ ప్రొప్రైటర్ వి.జగదీష్ కుమార్ బి.దన్వి, పి.శంకర్, వి.వంశి బాబు, జె.రాము, టి గణేష్, పి.లక్ష్మణ్ చౌదరి, జె.రామాంజనే యులు, అధిక సంఖ్యల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఆర్.ఎస్ బ్రదర్స్ నూతన షోరూమ్ ప్రారంభం
- హాజరైన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే బొండా



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి వచ్చిన తరువాత వ్యాపార వాతావరణం మెరుగైందని, వ్యాపారులు ధైర్యంగా తమ వ్యాపారాలను విస్తరిస్తున్నారని విజయ వాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు బాగుంటేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు. బీసెంట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఎస్ బ్రదర్స్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, యువ నాయకుడు బొండా సిద్దార్థ తదితరులు హాజరయ్యారు. ఎంపీ, ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్ ప్రారంభించి యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో మాట్లా డుతూ ఎంపీ కేశినేని శివనాథ్, "వ్యాపారులపై వచ్చే ఏదైనా సమస్యకు ప్రభుత్వం అండగా ఉం టుంది. వ్యాపారులు కేవలం ఆదాయాన్ని పుట్టించడమే కాకుండా, అనేక మందికి ఉద్యోగాలను కల్పిస్తున్నారు. వీరి అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది" అని తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, "నియోజకవర్గంలో ఇలాంటి భారీ షోరూమ్‌లు ఏర్పాటు కావడం ఎంతో ఆనందకరం. ఇవి మరెన్నో వచ్చి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షిస్తున్నాం. ప్రజల జీవనోపాధి మెరుగవుతుంది" అని పేర్కొన్నారు.

# ఆరోగ్యానికి.. బహుళ ప్రయోజనాలు.. తాటి ముంజలు





**పులివెందుల, ఏప్రిల్ 18 (జనస్వరం) :** వేసవి రాగానే గుర్తుకు వచ్చేవాటలో తాటి ముంజలు ఒకటి. సమయం సందర్భం రావ డంతో అవి మార్కెట్లో దర్శనమిస్తు న్నాయి. ప్రకృతి పరంగా లభి ంచే పండ్లలో తాటి ముంజలు ఒకటి. వీటిని చూస్తే ఎవరికైనా తినాలనిపిస్తుంది. ఇవి సగటు మనిషికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవిలో మనిషి శరీరంలో వేడిమిని తగ్గిం చేందుకు తాటి ముంజలు ఎంతో దోహదపడతాయి. వీటి సంతతి ఎక్కువగా నదీపరివాహక ప్రాంతాలు, వంకలు, వాగులలో కనిపి స్తుంది. వేసవిలో వీటి వల్ల చిరువ్యాపారులకు కొన్నాళ్ల పాటు ఉపాధి లభిస్తుంది. తాటిచెట్టు పండ్లలోని. జెల్లీ వంటి గుజ్జును సూచిస్తాయి. వేసవి కాలంలో విస్తృతంగా లభించే ఈ పండ్లు శరీరానికి చల్లదనాన్ని అందించి, ఆరోగ్యానికి అనేక ప్రయోజనా లను కలిగిస్తాయి. వీటి ఉపయోగాలు, ఆరోగ్య ప్రయోజనాల గురి ంచి తెలుసుకుందాం. తాటి ముంజల్లో అధిక నీటి శాతం ఉండ టం వల్ల, వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, వడదెబ్బను నివారి ంచడంలో సహాయపడతాయి..

**జీర్ణక్రియ మెరుగుదల :** ఈ పం డ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల, జీర్ణక్రియను మెరు గుపర్చడంలో సహాయపడుతుంది.

**ఇమ్యూనిటీ పెంపు :** విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటం వల్ల, తాటి ముంజలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయ పడతాయి. బరువు నియంత్రణు తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల, ఈ పండ్లు ఆకలిని తగ్గించి, బరువు నియం త్రణలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యం: తాటి ముంజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, చర్మానికి ఆరోగ్యాన్ని అందించి, వేడి తో సంభవించే చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడ తాయి. తాటి ముంజల్లో విట మిన్ ఏబీసీ పొటాషియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి ఖనిజా లు పుష్కలంగా ఉంటాయి. 100గ్రాముల తాటి ముంజల్లో సుమారు 43 కేలరీలు మాత్రమే ఉంటాయి. తాటి ముంజలను పైన ఉన్న పల్చని పొరతోనే తినడం ఆరోగ్యా నికి మంచిది. ఆ పొరలో కూడా అనేక పోషకాలు ఉంటాయి. మొత్తా నికి, తాటి ముంజలు వేసవి కాలంలో శరీరానికి చల్లదనా న్ని అందించి, ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనం కలిగి స్తాయి. తాటి నుంచి కల్లు తీస్తారు. ఈ తాటి కల్లు కూడా శరీ రంలోని వేడిమిని తగ్గిస్తాయి. ఇప్పటికీ తాటికల్లు అక్కడక్కడ లభి స్తుంది. తాటి బెల్లం కూడా తయారు చేస్తారు. షుగర్ వ్యాధి గ్రస్తులు ఎక్కువగా తాటి బెల్లాన్ని ఉపయోగిస్తారు. చెట్ల ఉపయో గాలు కూడా తెలుసుకుందాం. ఒకప్పుడు ఇంటికి తాటి వంతె లను ఉపయోగించే వారు. ఇవి వంద సంవత్సరాలు గడచినా చెక్కుచెదరవని. పెద్దలు చెబుతున్నారు. చిన్నచిన్న వాగుల్లో ఇవ తలి గట్టు నుంచి ఆవలికి చేరుకునేందుకు తాటి మొద్దులు విని యోగిస్తారు. పూర్వపు రోజుల్లో తాటి మట్టలను నివాసాలుగా ఉపయోగించేవారు. వీటిని పూరి గుడిసెలు అని అంటారు. ఇలా ఎన్నో ప్రయోజనాలన్న తాటి వృక్ష సంపద రోజురోజు కు తగ్గుతూ వస్తోంది. కారణాలు ఏమైనా తాటి వృక్ష సంపదను కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

## మే డేని ఘనంగా నిర్వహించాలి : ఏఐటీయూసీ




**పులివెందుల, ఏప్రిల్ 18 (జనస్వరం) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పిడికిలి బిగించి కార్మిక హక్కుల రక్షణ కోసం మేడే రోజున ప్రతినబూనుతోందని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి.బాదుల్లా తెలిపారు. శుక్రవారం వేంపల్లి పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షులు బళ్లారపు రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించి గోడపత్రాలు విడుదల చేశా రు. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయని, రక్తంచిందించి సాధించిన కార్మికచట్టాలు కళ్లెదుటే ఆవిరవు తున్నాయని, కొత్తహక్కులు, నూతన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమోకానీ ఉన్న హక్కులు, సౌకర్యాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యత ఉందన్నారు. శ్రామికవర్గ హక్కుల దినంగా యావత్తు ప్రప ంచ కార్మికవర్గం 139వ మేడేను జరుపుకుంటోందని కార్మికవర్గ హక్కుల పరిరక్షణ కోసం కర్తవ్య దినంగా నూతన హక్కుల సాధన వ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్ధంగా నేడు పరిస్థితి మారుతోందని ప్రస్తుత పాలకుల విధానాలు పాత హక్కులన్నీ హరించివేస్తుండడం కార్మికులను కలవరపరుస్తోందని ఆవే దన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, కార్మిక విధానాలు దేశ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయని 8గంటల పని విధానం స్థానంలో 12గంటల పని విధాన అమలుకు పారిశ్రామిక వేత్తలు పూనుకుంటున్నారని, సమానపనికి సమాన వేతనం చట్టాలు అమలు కావడం లేదని కార్మికులు వాపోతున్నారాణి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడం, లాభాల్లో నడుస్తున్న రైల్వేలు బొగ్గు పరిశ్రమ, విశాఖ ఉక్కు లాంటి 37ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం లాంటి చర్యలు కార్మికవర్గాన్ని పోరుదారుల్లోకి మళ్లిస్తున్నాయని, కరోనా కాలంలో కడగండ్ల పాలైన కార్మికవర్గం నేడు ఉక్రెయినపై రష్యా దాడి సాకుతో మరింత ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కుంటోందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందక కార్మికులు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలాజీ దస్తగిరి బాబు కృష్ణయ్య సిద్దయ్య చలపతి ఆర్కే వ్యాలి ట్రిపుల్ ఐటీ యూనియన్ నాయకులు రత్న మయ్య ప్రసాదు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా సిరిగిరి ఆదిలక్ష్మి ప్రమాణ స్వీకారం

**ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్న కార్యక్రమం**

**సత్తెనపల్లి, ఏప్రిల్ 18 (జనస్వరం) :** నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా సిరి గిరి ఆదిలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 20న ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రమాణ స్వీకార మహోత్సవం సత్తెనపల్లిలో ఘనం గా నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మినారాయణ, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు హాజరు కానున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సిరిగిరి శ్రీనివాస రావు ముఖ్య పాత్ర పోషించనున్నారు. ఆయన సతీమణి అయిన సిరిగిరి ఆదిలక్ష్మి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు, ఎన్డీఏ కూటమి సభ్యులు అందరూ పెద్దఎత్తున పాల్గొననున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయడానికి జనసేన పార్టీ నకరికల్లు మండల వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి ప్రజలం దరిని, ముఖ్యంగా జనసేన కార్యకర్తలను, హాజరై కార్యక్రమానికి తగిన గౌరవం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.

## గుడ్ ఫ్రైడే.. ఏసు క్రీస్తు త్యాగానికి ప్రతీక

- శిలువ మోసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- మూలపాడు ఆర్.సి.ఎం చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు, శిలువ మార్గం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 (జనస్వరం) :** ప్రపంచ మానవాళి పాప విముక్తి కోసం ఏసు క్రీస్తు చేసిన మహాత్మ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ గుడ్ ఫ్రైడేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం మండలంలోని మూలపాడు గ్రామంలోని ఆర్.సి.ఎం చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆ తరువాత నిర్వహించిన శిలువ మార్గం కార్యక్రమంలో ఎంపీ కేశినేని స్వయంగా శిలువ మోసి, క్రీస్తు త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏసు క్రీస్తు శిలువ మోస్తూ, శరీరంలోకి మేకులు దించబడిన వేళ కూడా శాంతినే ప్రకటించేవారు. ఆయన చూపిన మార్గం ప్రేమ, కరుణ, జాలి, దయ, క్షమాగుణం, ఓర్పు, సహనం అనే గొప్ప విలువలతో జీవించేందుకు మనల్ని మార్గనిర్దేశనం చేస్తుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మూలపాడు గ్రామాధ్యక్షుడు కాకి నాగరాజు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గరికపాటి శివ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గాలాయగూడెం శ్రీ నాగాస్విని పేరంటాల తల్లి నాలుగవ వార్షికోత్సవం

**ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనే ప్రభాకర్**






**దెందులూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** మండలంలోని గాలాయగూడెం గ్రామం లోని శ్రీ నాగాశ్వని పేరంటాల తల్లి నాలుగవ వార్షికోత్సవలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ కి పూజారి అన్నవరం దుర్గమ్మ, పూజారి శ్రీనివాసరావు కనకదుర్గ స్థానిక కూటమి నాయకులు, ఉత్సవ నిర్వా హకులు, గ్రామస్థులు ఆధ్వర్యంలో ఆలయ సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. భారీ గజ మాలలతో పాటు అడుగు అడుగున మహిళలు పూలవర్షం కురిపిస్తూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ నాగేశ్వని పేరంటాల తల్లి అమ్మ వారికి దెందులూరు ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల సుఖశాంతులను కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎల్లప్పుడూ గాలాయగూడెం గ్రామస్తులు చూపిస్తున్న అభిమానం ఎన్నటికీ మరువలేనిదని, స్థానిక కూటమి నాయకులు గ్రామస్తులకు అభి నందనలు తెలిపారు. అదే విధంగా అమ్మవారి 4వ వార్షికోత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. నేటి నుంచి ప్రారంభమై 3 రోజుల పాటు జరిగే శ్రీ నాగాస్వని పేరంటాల తల్లి ఉత్సవాలను ఎలాంటి అసౌకర్యం లేకుండా విజ యవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేసిన జగత్ రాయ్‌కు ఘన సన్మానం

**పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్**






**చింతపల్లి ఏప్రిల్ 18 (జనస్వరం) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన గ్రంథాలయ అధ్యాపకుడు తాంగుల జగత్ రాయ్‌కు ఘన సన్మానం లభించింది. కళా శాల మైదానం చుట్టూ ప్రహరి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంలో ఆయన చేసిన కృషిని గుర్తి ంచి, పాడేరు సబ్ కలెక్టర్, ఇన్చార్జి ప్రాజెక్టు అధి కారి సౌర్యమన్ పటేల్ ఆయనను అభినందించారు. డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విజయ భారతితో కలిసి జ్యోతి ప్రజ్వల కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాత్రి సమయంలో కళాశాల మైదా నంలో మద్యం సేవించే వారి అసాంఘిక కార్యకలాపాలు విద్యార్థులకు ప్రమాదంగా మారుతున్నా యని, ప్రహరి నిర్మాణం ద్వారా అటువంటి వాటిని అరికట్ట వచ్చన్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథ కం ద్వారా రూ. 1.5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే ఈ నిధులతో ప్రహరి నిర్మాణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాత్రుడు, అధ్యాపకులు రమణ, లీలా పావని, కెజియ, సంతోషి, రవీంద్ర నాయక్, జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు

**- కూటమి ప్రభుత్వ హయాంలో 9 నెలల్లో రూ.40 కోట్లతో గ్రావెల్ రహదారులు**

**- మన రైతు.. మన రామానాయుడు కార్యక్రమంలో మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** జగన్ ఐదేళ్ల పాలనలో రైతులను పట్టించుకోలేదని, ఒక రూపాయి పని కూడా నోచుకోలేదని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే రైతులకు మేలు జరిగే పనులకే ప్రాధాన్యత నిస్తుందని, ఒక్క పాలకొల్లు నియోజకవర్గం లోనే పంట కాలవలు, డ్రైను వెంబడి రూ.40 కోట్లతో గ్రావెల్ రహదారి నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గం మూడు గ్రామాల్లో రూ.2.62 కోట్లతో చేపట్టనున్న వంటకాలవల వెంబడి గ్రావెల్ రహదారి నిర్మాణాలకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడుకు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. 18.95 లక్షలతో నేరేడుమిల్లి గ్రామం రావిపాడు రోడ్డులో ఫీల్డ్ బోదిపై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, రూ.34.90 లక్షలతో రావిపాడు గ్రామ రావిపాడు బ్రిడ్జ్ సెంటర్ లో చించినాడ చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, రూ.55.40 లక్షలతో రావిపాడు, వద్ధిపర్రు గ్రామంలో నక్కల మేజర్ డ్రైన్ వంతెన వద్ద నక్కల మేజర్ డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 15 లక్షలతో వద్ధిపర్రు గ్రామ చింతల గరువు శ్మశాన వాటిక దగ్గరలో కొడమంచిలి చానెల్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, మరో 92.70 లక్షలతో ఆంజనేయ స్వామి గుడి దగ్గరలో కొడమంచిలి చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 45 లక్షలతో తాడేరు మీడియం డ్రైన్ బ్రిడ్జ్ దగ్గరలో తాడేరు మీడియం డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రావెల్ రహదారుల నిర్మాణాలు జరిగాయని, మళ్లీ ఇప్పుడు వేస్తున్నామన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎటువంటి పనులు జరగలేదన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పని చేస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో ఆ నాయకులు ప్రజల కోసం పనిచేయలేదని, రౌడీయిజం, గూండాఇజం, కక్షలు, వేధింపులు, సెటిల్మెంట్లు, రౌడీ షీటర్లుగా పని చేశారని అటువంటి వారిని భవిష్యత్తులోనూ నామరూపాలు లేకుండా తరిమికొట్టాలన్నారు. ప్రజల కోసం పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి భవిష్యత్తులోనూ అండగా నిలవాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో రామ భద్ర రాజు, మామిడిసేట్టి పెద్దిరాజు, బోనం నాని, వాసురాజు, జీఎస్ఎన్ రాజు, కూటమి నాయకులు అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**విఆర్ పురం, ఏప్రిల్ 18 (జనస్వరం) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని ప్రముఖ ఆయుర్వేదిక్ వైద్య నిపుణులు జమాల్ ఖాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ యూత్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జమాల్ ఖాన్ మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని.. హేళన చేయకుండా స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని, అదే విధంగా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. అంతేకాకుండా క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించిన తాను ప్రోత్సహిస్తానని తన వంతుగా 20,000 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. క్రీడల్లో గెలుపొందిన టీం జట్టుకు మొదటి బహుమతికి రూ. 30,116లు తనవంతుగా ఇవ్వనున్నట్లు జంగాల మల్లికార్జున రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు బొర్ర నరసింహారావు, బొర్రా నరేష్, పెందుర్తి సుదర్శన్, బీరక ప్రకాష్ రావు, శంకర్రావు,బొర్రా సూరి, ఆది, ముత్యాల సిద్దు సర్ఫరాజ్, టోర్నమెంట్ నిర్వాహకులు వేముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ గౌరవ వేతనంగా రూ.35,000 క్రెడిట్

**సీఎం చంద్రబాబు, లోకేష్, ఇతరులకు కృతజ్ఞతలు తెలిపిన కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్**



**గిద్దలూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** రాష్ట్రంలోని పాస్టర్స్‌కు గౌరవ వేతనంగా మే 2024 నుంచి నవంబర్ 2024 వరకు (7 నెలల) మొత్తం రూ.35,000 లను వారి ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా జమ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాసు, మైనారిటీ శాఖ మంత్రి ఫరుక్ లకు కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ జగన్ పాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాస్టర్స్ అందరూ మంచి మనసుతో ప్రభుత్వాల కొరకు, అధికారుల కొరకు ప్రార్థనలు చేసే వారని కొనియాడారు. ప్రభుత్వం పాస్టర్స్ సంక్షేమాన్ని గుర్తించి గౌరవ వేతనం విడుదల చేయడం అభినందనీయమన్నారు. పాస్టర్స్ సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకున్న ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ సంఘాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

## మానవాళి కోసం యేసుక్రీస్తు మహాత్యాగమే గుడ్ ఫ్రై డే

**ఆదాల ప్రభాకర్ రెడ్డి**



**నెల్లూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** కరుణామయుడైన ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన ఘట్టాలని మాజీ ఎంపీ ఆదాల శుక్రవారం తెలిపారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువులపట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ఇది జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశమని ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు ముహూర్తపు రాట ప్రతిష్ట



**చింతపల్లి, ఏప్రిల్ 18 (జనస్వరం) :** చింతపల్లి మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఈ సంవత్సరం మరింత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దురియ హేమంత్ కుమార్, పసుపులేటి వినాయక రావు, పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ముహూర్తపు రాట ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జాతర ఉత్సవం ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్టు ఆలయ ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ భారీగా సన్నాహాలు చేపట్టింది. ఈ సందర్భంగా ముహూర్తపు రాటను ప్రతిష్టించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ బేతాళుడు, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషా దేవిలు సమన్వయంతో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్దఎత్తున పాల్గొని ముత్యాలమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతర మహోత్సవాలు ప్రాంతీయ భక్తుల ఆదరణతో, సంప్రదాయబద్ధంగా జరగాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

## నిరుపేదకు అండగా ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్





ప్రత్తిపాడు, ఏప్రిల్ 18 (జనస్వరం) : మండలంలోని ధర్మవరం గ్రామంలో ఇటీవల పాముకాటికి గురైన నొక్కు దవిద్‌ను కాకినాడ జనరల్ హాస్పిటల్ కి వెళ్లిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మురళీకృష్ణ రాజు మెరుగైన వైద్యం చేయాలని డాక్టర్లను కోరారు. హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత ఇంటికి వెళ్లి దవిద్ ను ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆందోళన పడవద్దని ధైర్యం చెప్పిన కష్టంలో ఉన్న ప్రతి పేదవారికి అండగా ఉంటానని భరోసాకల్పించారు. ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజును ప్రతిపాడు మండలం పొదురుపాక గ్రామానికి చెందిన గిరిజనులు మురళీకృష్ణ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, తూపాటి బాబ్జి, యాళ్ల ఏసు, జువ్వల ముసలయ్య, తోట భాస్కర్, అంబటి గణేష్, కుడుముల శ్రీను, వెంటిపల్లి చంద్రశేఖర్, జువ్వల రవి, గుడాల కన్నా, బైరా శ్రీనివాసు ,దారా నవీన్, దడాల సతీష్, జువ్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడు మందకృష్ణ మాదిగ

**గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ**



**నెల్లూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం టౌన్‌లోని డా బీఆర్ అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, సీటీ ఇన్చార్జ్ మంద పెంచలయ్య మాదిగ, రూరల్ ఇన్చార్జీ సిద్దవరపు పెంచలయ్య మాదిగల ఆధ్వర్యంలో ముందుగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు సుదీర్ఘంగా అలుపెరుగని పోరాటం చేసి నేడు ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు సాధించి పెట్టిన గొప్ప పోరాట యోధుడని, అలాంటి నాయకుని నాయకత్వంలో పని చేయడం చాలా గర్వంగా ఉందన్నారు, రాబోయే కాలంలో మందకృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చిన ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగలు, మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఎందరో అమరుల త్యాగ ఫలితంతో మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు, నిర్బంధాలు ఎదుర్కొని జైలు జీవితం గడిపి నేడు ఎస్సీ వర్గీకరణ సాధించి నేడు మాదిగలను ఈ దేశంలో ఉన్నత శికరాలకు చేర్చిన గొప్పనేత అని కొనియాడారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమలులో ఈదేశ ప్రధాని నరేంద్ర మోడి చొరవ మరువలేనిదని ఈ రాష్ట్ర సీఎం చంద్రబాబు, డీప్యూటి సీఎం పవన్ కల్యాణ్ గార్లకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు బెజవాడ పాపయ్య మాదిగ,వేగూరి వెంకటేశ్వర్లు మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు తాళ్ళూరి శేషయ్య మాదిగ,ఎంఈఎఫ్ సీటి అధ్యక్షులు పరుసు వర ప్రసాద్,మంచు వేణు మాదిగ,కె రమణయ్య మాదిగ, నాగేశ్వరావు మాదిగ,పరమేష్ మాదిగ,కాకి రమణయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఎంఎఈఎఫ్ నాయకులు అధికసంఖ్యలో తదితరులు పోల్గొన్నారు

## శివారు కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

**టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**నెల్లూరు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, డి.యస్.ఆర్ లేఔట్ పార్థసారథి నగర్‌లో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలలకే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహాయ సహకారాలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇప్పటికే రూ.191 కోట్ల వ్యయంతో శరవేగంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. శివారు ప్రాంతాల అభివృద్ధికై ఇప్పటికే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని నిరంతరం శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. 17వ డివిజన్ డి.యస్.ఆర్ లేఔట్, పార్థసారథి నగర్ లో రోడ్లు, తాగునీటి సమస్య ఉన్నదని గుర్తించామని తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, డివిజన్ల కార్పొరేటర్లు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దమయపర్తి మురుగు డ్రైన్ పనులు పూర్తి చేసే బాధ్యత నాది

**పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** పట్టణంలో రూ. 14 కోట్లతో దమయ్యపర్తి మురుగు డ్రైన్ పనులకు ఎన్నికల ముందు మాటిచ్చానని, నేడు నెరవేర్చే దిశగా పనులు జరుగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం మంత్రి రామానాయుడు స్వయంగా దమయపర్తి కోడు పనులను పరిశీలించారు. సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పట్టణంలో సుమారు 15 వార్డులు, వర్షాకాలంలో తీవ్ర ముంపుకు గురవుతున్నాయని, ఆయా ప్రాంతాల ప్రజలు అనుభవిస్తున్న అవస్థలను స్వయంగా తాను చూశానన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో నిధులు తీసుకువచ్చి పనులు మొదలు పెట్టించానని, అడుగడుగునా వైసీపీ నాయకులు అడ్డు తగిలారన్నారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన పిదప, రూపాయి పని జరగకపోగా, టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన నిధులు సైతం రద్దు అయ్యాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మళ్లీ పనులు చేపట్టేలా నిధులు తీసుకువచ్చానన్నారు. మూడు ప్రాంతాల్లో జరిగే పనులను ఎప్పటికప్పుడు కూటమి నాయకులతో కలిసి పర్యవేక్షిస్తూ వేగవంతంగా జరిగేలా దృష్టి సారిస్తానన్నారు. ముఖ్య టీడీపీ నాయకులు అధికారులు పాల్గొన్నారు

## శంబేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 20న నవగ్రహాల విగ్రహాల పునఃప్రతిష్ట



**పాలకొల్లు, ఏప్రిల్ 18 (జనస్వరం) :** పట్టణంలోని 26వ వార్డులో గల పురాతన దేవాలయం (శ్రీ శృంగేరి శంకరమఠం) శ్రీ శంభేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 20వ తేదీ ఉదయం నవగ్రహాల విగ్రహాలు పునఃప్రతిష్ట కార్యక్రమం చేయనున్నట్లు ఆలయ ధర్మాధికారి కలగ గునేశ్వర రావు తెలిపారు. ఆలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గున్నేశ్వరరావు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ 1880లో తమ పూర్వీకులు ఆలయం నిర్మించడం జరిగిందని అనంతరం తమ తండ్రి శంభుప్రసాద్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, 2003లో తమ తండ్రి శంభు ప్రసాద్ శృంగేరిపీఠాధి పతులకు రాసి ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం తమ తండ్రి శంభుప్రసాద్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, 2003లో తమ తండ్రి శంభు ప్రసాద్ శృంగేరిపీఠాధి పతులకు రాసి ఇవ్వడంతో అప్పటి నుండి వారి సూచనల మేరకు ఆలయంలో వివిధ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అయితే 2013లో శ్రీ భారతీ తీర్థస్వామివారి ఆదేశాలతో ఆలయంలో శారదా మాత విగ్రహాన్ని శ్రీశంభేశ్వర, శ్రీవేంకటేశ్వరస్వామివార్ల ఆలయాల మధ్యలో నెలకొల్పాలని సూచించడం జరిగిందని, అయితే అమ్మవారి ఎదురుగా ఉండే నవగ్రహాలను తొలగించి ఆలయం ఈశాన్య భాగంలో ఏర్పాటు చేయమనడంతో, కొంత ఆలస్యం జరిగిందన్నారు. ఈనెల 19వ తేదీన విగ్రహాలను ఆగమ శాస్త్రాను సారం తొలగించి 20వ తేదీ ఆదివారం పంచాదివాసాల అనంతరం నూతనంగా నిర్మించిన మండపంలో నవగ్రహ విగ్రహాల పునఃప్రతిష్టను సుదురుపాటి శ్రీనివాస శర్మ బ్రహ్మత్వంలో చేయనున్నామని, ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు హాజరు కానున్నట్లు గున్నేశ్వరరావు, డాక్టర్ కెవిజిఎస్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ 1 మేనేజర్ డాక్టర్ కెవిజిఎస్ మూర్తి, బిహెచ్ వెంకట పతిరాజు, పిఎస్ఎన్ మూర్తి, వల్లూరి సూర్య ప్రకాశరావు, బ్రహ్మ సుదురుపాటి శ్రీనివాస శర్మ. పెండ్యాల భవానీ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ రెండో వార్షికోత్సవం

**- మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- 108 మంది రక్తదానం**



**పాయకరావుపేట, ఏప్రిల్ 18 (జనస్వరం) :** తొండంగి మండలం, వేమవరం గ్రామంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన కార్యక్రమానికి అనేక మంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ఎస్ ఆర్) మండుటి ఎండను సైతం లెక్క చేయకుండా 108 మంది రక్తదాతలు వచ్చి రక్తదానం చేసి ప్రాణదానం చేసిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సప్తగిరి హేచరీస్ అధినేత పెద బాబు, కొయ్య శ్రీనిబాబు, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు సతీష్ విచ్చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, ఇతర హేచరీల ఓనర్స్, ఫౌండేషనకు ఇప్పటి వరకు ఆర్థిక సహకారం అందించిన చేతులు మీదగా రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు మెమెంటో, సర్టి ఫికెట్, శాలువతో చిరు సత్కరం చేశారు. అనంతరం తుని పరిసర ప్రాంతాలలో నిస్వార్ధంగా సర్వీస్ చేస్తున్నా సేవకులకు కూడా మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, వేమవరం గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.